దుర్గమ్మను దర్శించుకున్న హోంమంత్రి అనిత

విజయవాడ, అక్టోబర్ 9 (తెలుగుప్రభ): దసరా ఉత్స వాల్లో భాగం గా సరస్వతీ దేవి అలంకారంలో ఉన్న విజయ వాడ కనకదుర్గమ్మను హోం మంత్రి వంగలపూడి అనిత బుధవారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ.. మూలా నక్షత్రం సంద ర్భంగా అమ్మ వారిని దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రిపై ఏర్పాట్లు అన్నీ పరిశీలించినట్లు తెలిపారు. క్యూ లైన్‌లో భక్తులతో కూడా మాట్లాడా నని.. అందరూ ఏర్పాట్లు బాగున్నాయని ఆనందాన్ని వ్యక్తపరిచారని తెలిపారు. భవానీ లకు సంబంధించి ప్రత్యేకమైన క్యూలైన్ మార్గాన్ని ఏర్పాటు చేయబోతు న్నామని వెల్లడించారు. సామాన్య భక్తులకు పెద్దపీఠం వేయడం కోసం అంతరాలయ దర్శనాన్ని నిలిపివేసినట్లు తెలిపారు.

కొండలమ్మ దేవస్థానం దగ్గర అన్న సమారాధనకు ఏర్పాట్లు

విజయవాడ, అక్టోబర్ 9 (తెలుగుప్రభ): జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి ఆలయం వద్ద శ్రీదేవి శరన్నవ రాత్రుల సందర్భంగా ఈనెల 10వ తేదీ గురువారం అమ్మవారి ఊరే గింపు మరియు భారీ అన్న సమారాధన నిర్వహించనున్నారు. ఈ నేప థ్యంలో బుధవారం గుడివాడ రూరల్ సీఐ సోమేశ్వరరావు, ఎస్సై సత్యనారాయణ, ఉత్సవ కమిటీతో ఆలయ కార్య నిర్వహణాధికారి ఆకుల కొండలరావు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురువారం జరగబోయే ఊరేగింపు అన్న సమారాధన కార్యక్రమాలకు వచ్చు యాత్రికులకు తగు ఏర్పాట్లు చేసినట్లు ఈవో తెలిపారు. అలాగే ఊరేగింపు, అన్న సమారాధన కార్యక్రమాల వద్ద ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్న ట్లు సీఐ సోమేశ్వరరావు తెలిపారు.

దొంగతనాలు అరికట్టడానికి ప్రజలు సహకరించాలి

కర్నూలు, ప్రతినిధి, అక్టోబర్ 9, (తెలుగు ప్రభ): దసరా పండు గకు ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లేవారు తస్మాత్ జాగ్రత్త ఉండాలని పిలుపునిస్తూ ఎస్పీ జి. బిందు మాధవ్ ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తాళం వేసిన ఇళ్లల్లో దొంగతనాలు జరుగకుండా ఉండేందుకు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం సేవలను వినియోగించుకోవాలని సూచించారు. తాళం వేసిన ఇళ్ళను లక్ష్యంగా ఎంచుకుని రాత్రి, పగలు నేరాలకు పాల్పడుతున్న దొంగలను నివా రించడానికి ఈ ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ ను అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. దొంగతనాలకు పాల్పడితే ఈ యాప్ తో పసిగడ తారనే భయాన్ని దొంగల్లో కలిగించడానికి ఈ యాప్ ను వినియోగం లోకి తీసుకురావడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఉచితంగా ఎల్.హెచ్.ఎం.ఎస్. మొబైల్ యాప్ సేవలను అందుబాటులో ఉంటాయన్నారు. ప్రజలు తమ అవసరాల నిమిత్తం బయట ప్రాంతాలకు వెళ్ళే సమయాల్లో తమ ఇండ్లలో ఎటు వంటి దొంగతనాలు జరగకుండా ఉండేందుకు ఎల్.హెచ్.ఎం.ఎస్. (లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం) సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డబ్బు, విలువైన ఆభరణాలు ఇంట్లో ఉంచి వెళ్ళ కూడదని ఖరీదైన వస్తువులను బ్యాంక్ లాకర్‌లో పెట్టుకోవాలన్నారు. రాత్రివేళ అనుమానంగా సంచరించేవారి గురించి, తాళం వేసిన ఇండ్ల వద్ద అపరిచిత వ్యక్తులు కనబడితే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలన్నారు.

పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి

గోనెగండ్ల, అక్టోబర్ 9 (తెలుగు ప్రభ): దసరా సెలవుల్లో చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సీఐ గంగాధర్ పిల్లల తల్లిదడ్రులకు సూచించారు. బుధవారం విలేకరుల సమావేశంలో సీఐ గంగాధర్ మాట్లాడుతూ దసరా సెలవులు కావడంతో పిల్లలు ఈతకు వెళ్లి ప్రాణాలు కోల్పోవడం, పొలాల దగ్గర క్రిమి సంహారక మందులు తాగి చనిపోవడం లాంటి ఘటనలు చూస్తూనే ఉన్నామన్నారు. దసరా సెలవులు ఉన్నందున పిల్లలు కాలువలు, చెరువులకు వెళ్లి వాటిలో సరదాగా ఈత కొడుతూ ప్రాణాలు మీదకు తెచ్చుకుంటున్నారనీ, కాబట్టి తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత వహించాలన్నారు. అలాగే చిన్న పిల్లలకు బైకులు ఇవ్వకూడదని, చెడు స్నేహాలు,చెడు తిరుగుళ్లకు వెళ్లకుండా, సెల్ఫోన్ లకు దూరంగా ఉండే విధంగా చూసుకోవాలనీ అన్నారు. అలాగే సెలవుల సందర్భంగా దూరప్రాంతాలకు ఇల్లు వదిలి వెళుతున్నప్పుడు ఇంటికి తాళాలు వేసుకొని తగు జాగ్రత్తలు తీసుకొని వెళ్ళిపోవాలన్నారు.

వంట సహాయకురాలు పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

కొలిమిగుండ్ల: అక్టోబర్ 9(తెలుగు ప్రభ): కొలిమిగుండ్ల మండలం లో ఉన్న కస్తూరిబా బాలికల విద్యాలయంలో వంట సహాయకురాలి పోస్టులు మూడు ఉన్నవి స్వీపర్ ఒకటి, చౌకీదారు, ఒకటి, నైట్ వాచ్మెన్ ఒకటి చొప్పున ఖాళీలు ఉన్నవి. అని ఎం ఈ వో అబ్దుల్ కలాం బుధ వారం తెలిపారు. ఈ ఖాళీలకు కొలిమిగుండ్ల మండల వాసులై, ఎస్సీ, ఎస్టీ, బీసీ,ఈబీసీ మహిళలు, విద్యార్హత ఏడవ తరగతి ఆపై చదువు కున్న వారు అర్హులని తెలిపారు.18 సంవత్సరముల నుండి 42 సంవ త్సరముల వయస్సు కలిగిన వారు ఈ నెల 15వ, తేదీ ఉదయం 11 గంటల లోపల అప్లై చేసుకున్న దరఖాస్తులను అందజేయ వలసిందిగా మండల విద్యాశాఖ అధికారి అబ్దుల్ కలాం తెలిపారు.



వైద్య రంగానికి ఆర్థిక సాయం

అందించేందుకు నీతి అయోగ్ సానుకూలం

ఫలించిన మంత్రి సత్యకుమార్ చర్చలు

అమరావతి, అక్టోబరు 9 (తెలుగుప్రభ): రాష్ట్రంలో రెండు, మూడు దశల్లో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశా లలకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌ను అవసరాల మేరకు అందించడానికి నీతి అయోగ్ సానుకూలంగా స్పందించింది. ఈ విషయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం ఢిల్లీలో నీతి అయోగ్ సభ్యులు డాక్టర్ కె.వినోద్ పాల్‌తో చర్చలు జరిపారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే ప్రతిపాదనల్ని సానుకూలంగా పరిశీలిస్తామని డాక్టర్ పాల్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని జిల్లా ఆసుపత్రులను మరింత పటిష్టం చేయడానికి మంత్రి సాయం కోరగా, నీతి అయోగ్ సభ్యుడు సానుకూలమైన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో రెండు, మూడు దశల్లో 12 కొత్త వైద్య విద్యా కళాశాలలు నిర్మించాల్సి ఉండగా, అందులో పాడేరు, పిడుగురాళ్ల కళాశాలల నిర్మాణం కేంద్రం సాయంతో జరుగుతోంది. కొత్త వైద్య కళాశాలలను ఒక్కోదానిని దాదాపు రూ. 500 కోట్ల ఖర్చుతో నిర్మించాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. నిర్మాణ ఖర్చుతో పాటు ఒక్కో కళాశాల నిర్వహణకు ఏడాదికి దాదాపు రూ. 200 కోట్ల ఖర్చవుతుందని అంచనా. మొత్తం 17 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటును 2021లో ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన గత రాష్ట్ర ప్రభుత్వం, వాటి నిర్మాణంలో మాత్రం పూర్తి నిర్లక్ష్యం వహించింది. రాష్ట్ర వాటాగా ఇవ్వాల్సిన నిధుల్ని కూడా సరిగా విడుదల చేయకుండా కేంద్రంతో పాటు నాబార్డు ఇచ్చిన నిధుల్ని కూడా పెద్ద మొత్తంలో గత ప్రభుత్వం దారిమళ్లించడ ంతో ఈ కళాశాలల నిర్మాణంలో భారీగా ఆలస్యం జరిగింది. ఈ నేపథ్యంలో ఇతర మార్గాల ద్వారా కొత్త కళాశాలల నిర్మా ణాన్ని చేపట్టాలని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆలోచి స్తోంది. సుదూర, జిల్లా స్థాయిలో ఈ కళాశాలల నిర్మాణాన్ని చేపట్టాల్సి ఉన్నందున కేంద్రం నుంచి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కోసం మంత్రి సత్యకుమార్ యాదవ్ నీతి అయోగ్‌తో చర్చించారు. అలాగు రాష్ట్రంలోని జిల్లా ఆసుపత్రులలో క్రిటి కల్ కేర్ బ్లాకుల్ని అభివృద్ధి చేయడానికి అవసరమయ్యే సాయ ంపై కూడా మంత్రి చర్చించారు. ప్రమాదాలు, ట్రామా కేర్ కేసులు ఎక్కువ అవుతున్నందున ఈ సేవల్ని పటిష్టం చేయాల్సి ఉందని వివరించారు. రాష్ట్రంలో 15 యాస్పిరేషనల్ బ్లాకుల్లో వివిధ రంగాల అభివృద్ధికి కేంద్రం సాయం అందిస్తుంది. ఇందులో భాగంగా ఆయా బ్లాకుల్లో వైద్య సేవల అభివృద్ధికి కేంద్రం సాయంపై కూడా చర్చించారు. అవిభక్త అనంతపురం జిల్లాలో స్థానిక పరిస్థితుల దృష్ట్యా మరికొన్ని అదనపు బ్లాకు లను యాస్పిరేషన్ బ్లాకులుగా గుర్తించాలని మంత్రి నీతి అయోగ్‌ను కోరారు. గంట సేపు సాగిన ఈ చర్చల సందర్భం గా మంత్రి సత్యకుమార్ యాదవ్ నీతి అయోగ్ సభ్యులు డాక్టర్ వినోద్ పాల్ ను రాష్ట్ర పర్యటనకు ఆహ్వానించగా, అందుకు ఆయన అంగీకరించారు. జాతీయ జల్ జీవన్ మిషన్ అమ లును అవిభక్త అనంతపురం జిల్లాలోని సాగు నీటి పారుదల పథకాల అమలుతో అనుసంధానం చేసి సాగునీటి సమస్య పరిష్కారినికి దోహదం చేయాలని మంత్రి సత్యకుమార్ కోరగా, ఈ విషయాన్ని సంబంధిత అధికారులతో చర్చిస్తామని నీతి అయోగ్ సభ్యులు హామీ ఇచ్చారు. రాయలసీమ ప్రాంతం లో ఎంతో ప్రాచుర్యం పొందిన కడప జిల్లాలోని శ్రీ కాశీ నాయన ఆశ్రమం, లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి అటవీ శాఖా పరంగా ఎదురవుతున్న సమస్యల్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ కేంద్ర అటవీ మరియు పర్యావరణ శాఖా మంత్రి భూపేంద్ర తో చర్చించి సమస్యలను పరిష్కరించాల్సిందిగా కోరారు. అటవీ పరిరక్షణ అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని ఈ క్షేత్ర నిర్వాహకులు అటవీ భూమి అవస రాలను మొదట ఆశించిన దానికంటే భారీగా తగ్గించి దాదాపు ఆరు హెక్టార్ల అటవీ భూమి అవసరమవుతుందని ప్రతిపాద నల్ని పంపారని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. దీనిని స్వాగతిస్తూ స్థానిక పర్యావరణ పరిస్థితులకు ఎటువంటి ఆటంకం కలగకుండా మధ్యే మార్గంగా పరిష్కారాన్ని కనుగొనగడానికి తమ శాఖ దోహదపడుతుందని కేంద్ర మంత్రి భూపేంద్ర హామీ ఇచ్చారు. తాను ప్రాతినిధ్యం వహి స్తున్న ధర్మవరం శాసన సభ నియోగకవర్గంలో మైనారిటీ ముస్లింల అభివృద్ధికి సాయం అందించాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ కేంద్ర మైనారిటీల సంక్షేమ శాఖా మంత్రి జార్జ్ కురియన్‌ను బుధవారం కోరారు. ముస్లిం మైనారిటీల ప్రయోజనం కోసం సద్భావనా భవన్‌లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, పశు పాలన, మత్స్యకారులకు కేంద్రం సాయం అందిస్తుంది. ఆయా విషయాలకు సంబంధించి ధర్మవరంతో పాటు ఇతర సమీప ప్రాంతాల మైనారిటీల ప్రయోజనం కోసం తగు కేంద్ర సాయాన్ని అందించాలని కేం ద్రాన్ని కోరారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదలను పరిశీలించి తగు సాయాన్ని అందించాలని కేంద్ర మంత్రి కురియన్ హామీ ఇచ్చారు. క్షేత్ర స్థాయి పరిశీలకు రాష్ట్రానికి రావాల్సిందిగా మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరగా.. కేంద్రమంత్రి అంగీకరించారని మంత్రి సత్యకుమార్ చెప్పారు.

ఆటపాటల్లో చిన్నారులు రాణించాలి

మంత్రి ఎస్. సవిత

అమరావతి, అక్టోబరు 9 (తెలుగుప్రభ: మార్కుల విషయంలో పిల్లలపై తల్లిదండ్రులు ఒత్తిడి తీసుకురావద్దు. చదువుతో పాటు ఆటపాటల్లో కూడా రాణించేలా చర్యలు తీసుకోవాలి. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై మన పిల్లలు ప్రాతినిధ్యం వహించే స్థాయికి చేరేలా తీర్చిదిద్దాలి. అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత అన్నారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయ బీసీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర సచివాలయంలో జ్యోతిబా సావిత్రిబాయి పూలే ప్రతిభా పురస్కార్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సవిత హాజరయ్యారు. ఈ సంద ర్భంగా మంత్రి సవిత అవార్డు గ్రహీతలు, ప్రతిభావంత లైన విద్యార్థులకు ఇస్తున్న రూ.3 వేల ఆర్థిక ప్రోత్సాహానికి అదనంగా తాను మరో రూ.వెయ్యి అందిస్తున్నానని వెల్లడించారు. బీసీల సంక్షేమంతో పాటు విద్యార్థుల భవిత కు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. బీసీలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. కేం ద్రానికి కూడా నివేదించడం జరుగుతుందన్నారు. ఏపీ సచివాలయ బీసీ ఉద్యోగుల పిల్లలకు జ్యోతిబా సావిత్రి బాయి పూలే పేరుతో ప్రతిభా పురస్కారాలు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. టెన్త్, ఇంటర్ లో విశేష ప్రతిభ కనబర్చిన చిన్నారులకు జ్యోతిబా సావిత్రి బాయి పూలే ప్రతిభా పురస్కారాలను మంత్రి సవిత చేతుల మీదుగా స్వయంగా అందజేశారు. అవార్డుతో పాటు మెమెంటో, రూ.4వేల నగదు, మెరిట్ సర్టిఫికెట్‌లను విద్యా ర్థులకు అందించారు. తల్లిదండ్రులు, చిన్నారులతో కలిసి ఫొటోలు దిగి వారిని మరింత ప్రోత్సహించారు. రాష్ట్ర సచి వాలయ బీసీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ కనకదుర్గమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

రావులపాలెం, అక్టోబర్ 9 (తెలుగు ప్రభ) : కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మవారిని బుధవారం నాడు ఎన్డిఏ కూటమి కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యా నందరావు దర్శించుకున్నారు అమ్మవారి కృపతో ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యాలతో వర్ధిలుతూ గ్రామాలు అభివృద్ధి చెందుతూ ఉండాలని వేడుకున్నారు ఆలయ అర్చకులు ఖండవల్లి నారా యణచార్యులు (నాని)అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బండారుకు ఆశీర్వచానాలు అందజేశారు ఆలయ కమిటీ చైర్మన్ వెలుగట్ల రామకృష్ణ. కమిటీ సభ్యులు కూటమి నాయకులు ఎమ్మెల్యే సత్యానందరావుకు స్వాగతం పలికారు శాసనసభ్యులు వెంట బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గండ్రోతు వీర గోవిం దరావు.టీడీపీ కొత్తపేట మండల అధ్యక్షులు కంఠంశెట్టి శ్రీని వాస్, తెలుగు రైతు రావులపాలెం మండల అధ్యక్షులు యర్రం శెట్టి నాగేశ్వరరావు (బుజ్జి). టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు మిరియాల రాము. జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు యర్రంశెట్టి రాంమోహన్ రావు (రాము). మాజీ ఎంపిటిసిలు గండ్రోతు రాజు. కముజు గణపతి.గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు జని పిరెడ్డి గణపతి. మానే ప్రసాద్. గోపిశెట్టి నాగేంద్ర. మానే రాజు. తదితరులు ఉన్నారు.

ఘనంగా మెగా డైరెక్టర్ వి.వి. వినాయక్ జన్మదిన వేడుకలు

రావులపాలెం, అక్టోబర్ 9 (తెలుగు ప్రభ) : ఘనంగా జరిగిన మెగా డైరెక్టర్ వినాయక్ జన్మదిన వేడుకలు ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను సినీ ప్రేక్షకులకు అందించిన ప్రముఖ సినీ దర్శకులు వి. వి. వినాయక్ పుట్టినరోజును పురస్కరించుకొని మండలం పరిధిలోని ఈతకోట గ్రామం లో బుధవారం నాడు ఆయన అభిమానులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు వినాయక్ సేవా యూత్ సర్కిల్ అధ్యక్షులు గండ్రోతు వీరగోవిందరావు. గండ్రోతు దుర్గాసురేష్ ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచాయతీ వీధిలోని కమ్యూనిటీ హాల్ రామాలయం వద్ద పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు సేవా యూత్ సర్కిల్ సభ్యులు ఏర్పాటు చేసిన కేకును ముఖ్య అతిథులుగా విచ్చేసిన టోల్ గేట్ రూట్ మేనేజర్ గంటా సురేష్.టీడీపీ తెలుగు రైతు మండల అధ్యక్షులు యర్రంశెట్టి నాగేశ్వరరావు (బుజ్జి).టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు మిరియాల రాము మాజీ ఎంపిటిసి సభ్యులు గండ్రోతు రాజు..టీడీపీ సీనియర్ నాయకులు జనిపిరెడ్డి వెంకట సురేష్. గుబ్బల రాము చేతులు మీదుగా కేక్ కటింగ్ నిర్వహించి చిన్నారులతో కలిసి ప్లకార్డులతో వినాయక్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు జనసేన వీర మహిళా గండ్రోతు దుర్గాదేవి ఆధ్వర్యంలో పలువురు వృద్ధులకు పండ్లు.రస్కుల ప్యాకెట్లు దుప్పట్లును అంద జేశారు. మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ పంచా యతీ కార్యదర్శి మాడుగుల సుందర రామలక్ష్మ ణ శర్మ చేతులు మీదుగా పలువురికి దుప్పట్లు రస్కుల ప్యాకెట్లు పండ్లును అందజేశారు వినాయక్ సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిలుతూ మరెన్నో అద్భుతమైన చిత్రాలను అందించాలని ఉదయం ఆయన గోత్ర నామాలతో కమ్యూనిటీ హాల్ రామాలయంలో శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయంలో పలు ఆలయాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆది చిత్రంతో దర్శకత్వ జీవితాన్ని ఆరంభించిన వి. వి.వినాయక్ పలు హీరోలతో విజయవంతమైన చిత్రాలను రూపొందించి 17 సినీమాలను ప్రేక్షకులకు అందించి ఘన విజయాలను అందుకున్నారని కొనియాడారు అభిమానులు నిర్వహి స్తున్న సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ధర్మాసనం నాగేశ్వర రావు, పొట్టుపోతుల వీరబాబు, కర్రి వెంకట్రావు, గండ్రో తు నాగేశ్వరరావు, నరాలశెట్టి రామకృష్ణ, గండ్రోతు శ్రీని వాస్, నాగిరెడ్డి దుర్గారావు, యర్రంశెట్టి ఆదినారాయణ, కర్రి సత్యనారాయణ, వంక శ్యామల నరసింహ (నాని), గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

బన్ని ఉత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

కర్నూలు, ప్రతినిధి, అక్టోబర్ 9, (తెలుగు ప్రభ): దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలో అత్యం త వైభవంగా నిర్వహించే దేవరగట్టు శ్రీ మాల మల్లే శ్వర స్వామి బన్ని ఉత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహిం చుకోవాలని జిల్లా ఎస్పీ గరికపాటి బిందు మాధవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 12 శనివారం రాత్రి దేవర గట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవం సంద ర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగ కుండా పోలీసు యంత్రాంగం అన్ని రకాల పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టిందని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ తెలిపారు. బన్ని ఉత్సవానికి 800 మంది పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశామ న్నారు. ఇందులో 7 మంది డిఎస్పీలు, 42 మంది సిఐలు, 54 మంది ఎస్సైలు, 112 మంది ఎఎస్సైలు హెడ్ కానిస్టేబుళ్ళు, 362 మంది కానిస్టే బుళ్ళు, 50 మంది స్పెషల్ పార్టీ పోలీసులు , 3 పటాలన్ల ఎఆర్ పోలీసులు , 95 మంది హోంగార్డులు బన్ని ఉత్సవం బందోబస్తు విధులలో పాల్గొంటారని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి నిఘా ఏర్పాటు చేసిందన్నారు. బన్ని ఉత్సవంలో ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి, అల్లర్లు, నిప్పులు విసరడం వంటివి చేస్తే అలాంటి వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని, ఉత్సవంలో మద్యం సేవించి రింగులు గల కర్రలతో ఉత్సవంలో పాల్గొనడం వల్ల తలలకు గాయాలు కావడం వంటి దుష్పరిమాణాలపై దేవరగట్టు చుట్టు ప్రక్కల నెరణికి, కొత్తపేట, అరికెర, ఎల్లార్తి, గ్రామాలలో పోలీసు, రెవిన్యూ శాఖల సమ న్వయంతో ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, దేవరగట్టు పరిసర గ్రామాల్లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని ముందు జాగ్రత్తల చర్యల్లో భాగంగా గతంలో ఘర్ష ణకు పాల్పడ్డ వారిని, అక్రమ మద్యం రవాణా చేసే వారిని గుర్తించి 148 మందిని బైండోవర్ చేసి అదుపు లోకి తీసుకున్నామన్నారు. దేవరగట్టు చేరుకునే పరిసర గ్రామాల్లోనూ, ప్రధాన రహదారుల్లోనే కాక చిన్న చిన్న దారుల్లోనూ బందోబస్తు, చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఉత్సవంలో ఎలాంటి రక్త గాయాలు కాకుండా పూర్తిగా అదుపులోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. బన్ని ఉత్సవంలో ఫైర్ సిబ్బంది, వైద్యసిబ్బంది, అంబులెన్స్ సర్వీసులు అం దుబాటులో ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకున్నా మని ఉత్సవం ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, భక్తుల్లో మార్పు రావాలని, ఈ కర్రల సమరానికి స్వస్తి పలకాలని దేవరగట్టు పరిసర ప్రాంతాల ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

మాజీ ఎమ్మెల్యేకి సన్మానం

కోటపాడులో ముగిసిన వీరభద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట పూజలు

కొలిమిగుండ్ల, అక్టోబర్ 9(తెలుగు ప్రభ): బనగాన పల్లె మాజీ ఎమ్మెల్యే కా ట సా ని రామిరెడ్డికి, ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్మన్ ఎ ర్ర బో తు ల పాపిరెడ్డికి కొలిమిగుండ్ల మండ లం కోటపాడు గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు సన్మానం బుధవారం చేశారు. కొలిమిగుండ్ల మండలం కోటపాడు గ్రామంలో శ్రీ వీరభద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట పూజలకు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరై స్వామికి ప్రత్యే క పూజలు నిర్వహించారు. పూర్ణాహుతి పూజల్లో పాల్గొ న్నారు. గత సోమవారం ప్రారంభమైన ప్రతిష్ట పూజలు భాగంగా బుధవారం వీరభద్ర స్వామి విగ్రహ ఆలయం గణపతి, నంది, ధ్వజ స్థంభం ప్రతిష్ఠ పూజలు వేద పండితులు ఎల్లాల సంపత్ కుమార్ శర్మ, అసుండి హను మాన్ శాస్త్రి, అన్నా వజ్జుల శ్రీధర్ శర్మ ల ఆధ్వర్యంలో ప్రతిష్ట పూజలు నిర్వహించారు. అన్నదానం చేశారు.

విద్యార్థులతో సరస్వతీదేవి పూజలు

రావులపాలెం, అక్టోబర్ 9 (తెలుగు ప్రభ): అత్యంత వైభవం గా అమ్మవారి ఆలయంలో సరస్వతీదేవి పూజలు. దసరా మహో త్సవాన్ని పురస్కరించుకొని మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలోని జాతీయ రహదారి చెంతనే కొలువై ఉన్న శ్రీ కనక దుర్గమ్మ వారి ఆలయంలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రుల పూజ ఉత్సవాలలో భాగంగా బుధవారం నాడు ఆలయ అర్చ కులు ఖండవల్లి నారాయణచార్యులు (నాని) ప్రత్యేక పూజలు నిర్వహించారు నవరాత్రులు ప్రతీ రోజు విశేష పూజలు జరుగుతున్నాయి ఆలయ కమిటీ చైర్మన్ వెలుగట్ల రామకృష్ణ. కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏడోవరోజున ఆలయంలోని అమ్మవార్లకు చిన్నారులు విద్యార్థులతో సరస్వతీదేవి పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు చుట్టూ ప్రక్కల గ్రామాల నుండే కాకుండా ఉభయ గోదావరి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి చిన్నారులు విద్యార్థులు మహిళలు భక్తులు సరస్వతీదేవి పూజల్లో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

విజేతలను అభినందించిన కలెక్టర్

కర్నూలు, ప్రతినిధి, అక్టోబర్ 9, (తెలుగు ప్రభ): అక్టోబర్ 4 నుండి 6వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో నిర్వహించిన 37వ అంతర్ జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని జిల్లాకు చెందిన క్రీడాకారులు 7 బంగారు, 8 వెండి, 12 కాంస్య పతకాలు సాధించారని పోటీలలో పాల్గొన్న ఐదు మంది క్రీడాకారులు గుంటూరులో నిర్వహించే సౌత్ జోన్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి బి భూపతి రావు తెలిపారు. డి ఎస్ డి ఓ ఆధ్వర్యంలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు బుధవారం జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషను కలెక్టర్ చాంబర్లో కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారిని అభినందించారు. గుంటూరులో నిర్వహించే సౌత్ జోన్ జాతీయస్థాయి పోటీలలో రాణించి జిల్లాకు మంచి పేరు, ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ కోచ్ జి.కాశీరావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

భూమా అఖిలాప్రియను కలిసిన ఎంఎస్ఆర్

డోన్ ప్రతినిధి, అక్టోబర్ 9 (తెలుగు ప్రభ): నూతనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి నియమితులైన సందర్భంగా ఆళ్ళ గడ్డ ఎమ్మెల్యే, మాజీ మంత్రి భూమా అఖిలప్రియా దంపతు లను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్ప గుచ్ఛం అందించి ధన్యవాదాలు తెలిపారు.

ICICI Home Finance | కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, అంధేరి-కుర్లా రోడ్డు, అంధేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా
బ్రాంచ్ కార్యాలయం: 54-20-1బి, యూనిట్ నెం.4, మూడవ అంతస్తు, సూర్య ప్రకాష్ స్క్వేర్, గురునానక్ కాలనీ, రెవిన్యూ వార్డు నెం.2, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007

(రూల్ 8(6)కు నిబంధన చూడండి) స్థిరాస్తుల అమ్మకానికి ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6)కు నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన
ఈ దిగువ తెల్పిన సంక్షిప్త వివరాల ప్రకారం ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీచే స్వాధీనం చేసుకోబడి సెక్యూరిటీ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన ఈ దిగువ తెల్పిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "అక్కడ ఏమున్నదో అది" మరియు "అక్కడ ఏమున్నదో సరే పద్ధతి" మీద విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు గ్యారంటార్ (లు)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

క్ర. సం	రుణగ్రహీత(లు) / సహ రుణగ్రహీతలు/ గ్యారంటార్లు / న్యాయ వారసుల పేరు, రుణ ఖాతా నెం.	తెలిసిన తాకట్టు రుణ భారాలు ఏవైనా ఉంటే వాటితో సెక్యూర్డ్ ఆస్తి (లు) వివరాలు	బకాయి మొత్తం	రిజర్వు ధర బయానా సొమ్ము ధరావత్తు	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది & సమయం	వేలం తేదీకి ముందు ఒక రోజు	SARFAESI దశ
(ఎ)	(బి)	(సి)	(డి)	(ఇ)	(ఎఫ్)	(హెచ్)		(ఐ)
1	సామ ఉష శ్రీ (రుణగ్రహీత) సామ రామచంద్రారావు (సహ-రుణ గ్రహీతలు1), తరుణ్ సాయి సామ (సహ-రుణగ్రహీతలు 2)విశ్వ తేజ సామ (సహ-రుణగ్రహీతలు 3) LHVJW00001324226	ఆర్ఇ. సర్వే నెం. 166/4, ఓల్డ్ మునిసి పల్ వార్డు నెం. 5/2, ఓల్డ్ అసెస్‌మెంట్ నెం. 3538ఎ/1, డోర్ నెం.5-7-23/1, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం.1073014589, ప్రస్తుత డోర్ నెం. 5-7-23/3, బ్రిజర్‌పేట్, చిట్టి నగర్ ఏరియా, విద్యాధరపురం, విజయవాడ, కృష్ణా జిల్లా	రూ. 37,24,373/- (3 సెప్టెంబర్ 2024 నాటికి)	రూ. 40,87,260/- రూ. 4,08,726/-	6 నవంబర్, 24 ఉ.11 గం.- మ. 3 గం.	13 నవంబర్, 24 మ.2 గం.- మ. 3 గం.	12 నవంబర్, 24	లాంఛన ప్రాయ స్వాధీనత
2	గంజికుంట కోదండ రామాంజ నేయులు (రుణగ్రహీత) గంజి కుంట శ్రీనివాసరావు (సహ-రుణగ్రహీతలు 1), LHVJW00001482328	ఆంధ్రప్రదేశ్‌లో గల ఆర్ఎస్ నెం.413/ఎ, ఓల్డ్ అసెస్‌మెంట్ నెం.605599, కొత్త అసెస్‌మెంట్ నెం. 1073195211, పాత డోర్ నెం. 53-1-50, కొత్త డోర్ నెం. 53-1-50/1 విజయనగర్ కాలనీ, గుణదల, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా.	రూ. 44,46,136/- (3 సెప్టెంబర్ 2024 నాటికి)	రూ. 43,54,020/- రూ. 4,35,402/-	6 నవంబర్, 24 ఉ.11 గం.- మ. 3 గం.	13 నవంబర్, 24 మ.2 గం.- మ. 3 గం.	12 నవంబర్, 24	లాంఛన ప్రాయ స్వాధీనత

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెంట్ మ్యాటెక్స్ నెట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://assets.matexauctions.com) పై నిర్వహించబడుతుంది. తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలను 12 నవంబర్, 2024 వరకు సా. 5.00 గం.ల లోగా చెల్లించటానికి ఆఖరి అవకాశం ఇవ్వబడుతుందని లేనిచో ఈ సెక్యూర్డ్ ఆస్తులు పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయని తనఖా పెట్టిన వ్యక్తులకు నోటీసు ఇవ్వడం అయినది.
కాగోరు పాటదారులు బయానాను పైన తెల్పిన ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ చిరునామా వద్ద 12 నవంబర్, 2024న లేదా ఆలోగా సా. 4.00 గం.ల లోగా ఆర్‌టిజిఎస్ /డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలం ఇ ని రిఫర్ చేయండి) దాఖలు చేయాలి. కాగోరు పాటదారు(లు) రిజిస్ట్రేషన్ ఫారం మరియు బిడ్ నియమ నిబంధనల ఫారం యొక్క సంతకం చేసిన కాపీని కూడా పైన తెల్పిన ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామా వద్ద 12 నవంబర్, 2024న లేదా ఆలోగా సా. 5.00 గం.ల లోగా దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి)ని "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్- వేలం" పేర పైన తెల్పిన బ్రాంచ్ కార్యాలయం చిరునామా వద్ద చెల్లించబడేలా జాతీయ / షెడ్యూల్డ్ బ్యాంక్ నుంచి తీసినది అయి ఉండాలి.
తనిఖీ, వేలం నియమ నిబంధనలు లేదా టెండర్ల దాఖలుకు సంబంధించి ఏవేని తదుపరి స్పష్టీకరణల కోసం ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను 9920807300పై సంప్రదించవచ్చును.
తదుపరి కారణం చూపకుండా ఏ బిడ్డు నైనా లేదా అన్ని బిడ్‌లనైనా తిరస్కరించుటకు అధీకృత అధికారికి హక్కు కలదు. అమ్మకానికి సంబంధించిన వివరమైన నియమ నిబంధనల కోసం దర్శించండి https://www.icicihfc.com/.
అధీకృత అధికారి,
తేది: 10.10.2024, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ , సిఐఎన్: U65922MH1999PLC120106